క్లుప్తంగా

నేడు మండల సమావేశం

మద్దూరు: మండల సర్వసభ్య సమావేశాన్ని గురువారం మధ్యాహ్నం 2 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు హాజరుకావాలని సూచించారు. అలాగే అన్నిశాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని పేర్కొన్నారు.

అగ్నివీర్‌కు ఎంపికైన యువకులకు సన్మానం



మద్దూరు: మండలంలోని వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలం నుంచి అగ్నివీర్‌కు ఎంపికైన యువకులు బుధవారం మండల కేంద్రంలోని షా గార్డెన్‌లో సన్మానించారు. గత నెల జరిగిన ఎంపిక ప్రక్రియలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 14మంది యువకులు ఎంపికైయ్యారు. వారికి వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ సలీం, జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, సర్పంచ్ అరుణ, ఎంపీటీసీ వెంకటయ్య, సంజీవ్ పూలమాలతో సన్మానించారు. దేశ రక్షణ కోసం అగ్నివీర్ ఎంపిక కావడం చాలా సంతోషకరమన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్, జనార్దన్, ఆతీక్, అన్వర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ పున:ప్రతిష్ఠాపన



ఊట్కూరు: మండలంలోని చౌడేశ్వరి దేవి ఆలయంలో బుధవారం వైభవంగా విగ్రహ పున:ప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపూజా, ఆలయ ప్రవేశం, మహాగణపతిపూజా, యాగశాల ప్రవేశం, కళశ స్థాపన, ప్రతిష్ఠమూర్తుల ఊరేగింపు, హోమం నిర్వహించారు. మహిళలు జల్దిబిందె కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బుద్దిమోనప్ప, గుండిమితోటప్ప, శ్రీశైలం, హన్మంతు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన ఉద్యోగికి సన్మానం



మరికల్: మండల తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ మంజుల సీనియర్ అసిస్టెంట్‌కు పదోన్నతి రావడంతో బుధవారం సిబ్బంది ఘనంగా సన్మానించారు. పదోన్నతిపై మిడ్జిల్ మండలానికి బదిలీపై వెళ్తున్న మంజులను తహసీల్దార్ సునితతోపాటు ఇతర సిబ్బంది సన్మానించి భవిష్యత్‌లో మరిన్ని ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీటీటీ లతారెడ్డి, ఆర్ఐలు శ్రీశైలం, సుధాకర్‌రెడ్డి, గోపాల్‌రావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు



మరికల్‌లో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



నారాయణపేటలో వనదుర్గాదేవిగా..



నారాయణపేటలో మహాలక్ష్మీ దేవిగా..



ధన్వాడలో అంబాభవాని ఆలయంలో లక్ష్మీదేవిగా అమ్మవారు

నారాయణపేట రూరల్: దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని అంబాభవాని ఆలయంలో అన్నపూర్ణదేవిగా, అశోక్‌నగర్ మాలలాంభిక ఆలయంలో గౌరీగణేష్‌సుబ్రమణ్యం అవతారంలో అయ్యప్పస్వామి ఆలయంలోని వైష్ణవిమాతగా, సింగారం శ్రీగిరి కొండపై మహాలక్ష్మిదేవిగా, కోటకొండ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో వనదుర్గామాతగా దర్శనమచ్చింది. అదేవిధంగా శక్తిపీఠం, మహంకాళి, చౌడేశ్వరి, లోకాయపల్లి లక్ష్మమ్మ, సింగారం గిరిపీఠం, నగరేశ్వరాలయాల్లో ప్రత్యేక అలంకరణలు చేసి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అష్టోత్తర శతనామావళి, శ్రీచక్ర కుంకుమార్చన చేపట్టారు.

మక్తల్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణంలో కన్యకాపరమేశ్వరీ ఆలయంలో బుధవారం వాసవీమాతా అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం మహిళ భక్తులు అమ్మవారికి ప్రతేక్యపూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఉమామహేశ్వర ఆలయంలో నల్లజానమ్మ, కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవీమాతకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే బ్రహ్మంగారి ఆలయం వద్ద దుర్గామాతకు భక్తులు ప్రత్యేకంగా పూజలు చేశారు.

ధన్వాడ: దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం మండల కేంద్రంలోని పలు మండపాలలో ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహాలకు భక్తులు ప్రత్యేకపూజలు చేశారు. బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన అమ్మవారిని అన్నపూర్ణా దేవిగా అలంకరించారు. అంబాభవాని ఆలయంలో లక్ష్మీదేవిగా గంగాదేవి ఆలయంలో అన్నపూర్ణా దేవిగా మారుతినగర్ కాలనీలోని ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహాన్ని గాయత్రిదేవిగా అలంకరించి పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కృష్ణా: మండల కేంద్రంలోని దుర్గామాతకు బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవీఆశీస్సులు అందరిపై ఉండి ఈ ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శివరాజ్‌పాటిల్, శివప్ప, మహాదేవ్, వెంకటేష్, అంబ్రేష్, శివప్ప పాల్గొన్నారు.

ఊట్కూరు: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం మండలంలోని భక్తులు అంబాభవాని ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు కాత్యాయిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో భక్తులు చౌద్రి, అశోక్, చంద్రప్రకాష్ పాల్గొన్నారు.

మరికల్: మండల కేంద్రంలోని శివాలయంలో ఏర్పాటుచేసిన అమ్మవారు బుధవారం మహంకాళి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని పట్టువస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఎలిగండ్లలో గాయత్రిదేవిగా దర్శనమిచ్చారు.



కృష్ణాలో దుర్గామాతా పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



నారాయణపేట అయ్యప్పస్వామి ఆలయంలోని వైష్ణవిదేవి మాత..



నారాయణపేటలో అంబాభవాని ఆలయంలో అన్నపూర్ణాదేవిగా..



నారాయణపేట అశోక్‌నగర్ మాలలాంభికాదేవి ఆలయంలో



ఊట్కూరులో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

గోవా మద్యం పట్టివేత



కృష్ణా: మండల సరిహద్దులో చెక్‌పోస్టులో బుధవారం ఎక్సైజ్ అధికారులు, స్థానిక పోలీసులు సంయుక్తంగా వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో ఓ కారులో గోవా నుంచి తీసుకొచ్చిన 6.25 లీటర్స్ మద్యం లభించిందని ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. వ్యక్తిపై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బీజేపీలో చేరిక..



నర్వ: బీజేపీ సిద్ధాంతాలకు ఆకర్శితులై బుధవారం మండలంలోని బీజేపీ రాష్ట్ర నాయకులు జలంధర్ రెడ్డి సమక్షంలో యువకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ మండలం బాలకిష్టాపూర్‌కు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి 40మంది యువకులు బీజేపీ పార్టీలో చేరారు. వీరికి జలంధర్ రెడ్డి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ... నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలు కంకణ బద్దులై ఉండాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు శిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాదాసి కుర్వ సంఘం భవనం ప్రారంభం



నర్వ: మండలంలోని పాథర్చేడ్‌లో మాదాసి, మాదారి కుర్వ సంఘం కమ్యూనిటీ భవనాన్ని బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్యసాగర్ రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. మాదాసి కుర్వకులస్తులు ఐక్యతతో తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. శరణప్ప, వివేకవర్ధన్‌రెడ్డి, అశోక్‌గౌడ్, ప్రధానకార్యదర్శి మహేష్, రంగప్ప, రాణిబాల్‌రాజ్, నర్సింహులు, కొండన్న పాల్గొన్నారు.

వైష్ణవి ఆలయంలో నవ వసంతాల పండగ



వైష్ణవి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

నారాయణపేట రూరల్: పట్టణ శివారులోని అయ్యప్పస్వామి ఆలయ ఆవరణలో నిర్మించిన శ్రీ మాతా వైష్ణవిదేవి ఆలయం నిర్మించి తొమ్మిది వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా బుధవారం ప్రత్యేక హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, అలంకరణ, ప్రత్యేక పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అదేవిధంగా మండలంలోని సింగారం శివారులోని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మహిళల ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం చేపట్టారు. ఆలయ ధర్మకర్తలు సంధ్యారాణి, వెంకటరమణ, అర్చన, ప్రభంజన్, జ్యోతి, వెంకటేష్, అనిల్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు కురుమలు వ్యతిరేకం కాదు..

నర్వ: మాదాసి, మాదారి కురుమలు బీఆర్ఎస్‌కు వ్యతిరేకం కాదని పార్టీ నాయకులు ఎర్ర నర్సింహ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు.. కొంతమంది పనికట్టుకుని దుష్పచారం చేస్తున్నారని, మాదాసి కురుమలు తమ వైపే ఉన్నారన్నారు. నియోజకవర్గంలో కురుమల సంక్షేమానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కృషిచేశారన్నారు. ఈ ఎన్నికల్లో ఆయన వెంబడే ఉండి గెలుపుకోసం కృషిచేస్తామన్నారు. మాదాసి, మాదారి కురుమల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తున్నామని అంతే తప్ప బీఆర్ఎస్‌కు వ్యతిరేకమని విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు మేము వ్యతిరేకం కాదన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు శేఖర్‌యాదవ్, సర్పంచ్ శివన్న, ఉప సర్పంచ్ నాగరాజు, కల్వాల్ ఎల్లప్ప, మల్లేష్, చిన్న కిష్టన్న, శ్రీనువాసులు, రాజేష్, లింగన్న తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..

మక్తల్: మండలంలోని గుడిగండ్లకు చెందిన ఎంఈఓ వీఆర్ఎస్ లక్ష్మీనారాయణ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషిచేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ ఆంజనేయులుగౌడ్, ఊట్కూర్ జెడ్పీటీసీ సభ్యుడు అశోక్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



ప్రజా పాలనలో బీఆర్ఎస్ విఫలం



కోస్గిలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మద్దూర్‌లో..

కోస్గి: ఆయా మండలాల్లోని కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి ప్రచారంలో భాగంగా పార్టీ నాయకులు బుధవారం పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ.. కోట్లాది రూపాయలు అప్పులు చేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలనలో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి వారి అభివృద్ధికోసం పనిచేస్తే ప్రస్తుత ప్రభుత్వం సొంత కుటుంబ అభివృద్ధికి పనిచేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి రేవంత్‌రెడ్డిని భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్ వార్ల విజయ్‌కుమార్, మండలాల పార్టీ అధ్యక్షులు రఘువర్ధన్‌రెడ్డి, విక్రంరెడ్డి, బెజ్జు రాములు, తుడుం శ్రీనివాస్, గోవర్దన్‌రెడ్డి, ఇద్రీస్, భానునాయక్, నాగులపల్లి నరేందర్, సలీం, విద్యాసాగర్, ఓంప్రకాష్, ప్రభోత్తం, నర్సింహ, నాచారం వెంకట్రాములు, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలోని మద్దూరు, అల్లీపూర్, మోమినాపూర్, నిడ్జింత, తదితర గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. ఈ సారీ అసెంబ్లీ ఎన్నికల్లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చని కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించాలని ప్రజలకు సూచించారు. ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బెల్టు షాపుల్లో తనిఖీ

అమరచింత: మండలంలోని చంద్రనాయక్‌తండాలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్టుషాప్‌లో తనిఖీ నిర్వహించి యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. ఎన్నికల నిబంధనలో భాగంగా గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయాలు నిర్వహిస్తున్న వారి వివరాలను సేకరిస్తూ ఆకస్మికంగా దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చంద్రనాయక్‌తండాకు చెందిన మణ్యం అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా దాడులు నిర్వహించి ఎనిమిది బీరు సీసాలు, మూడు క్వాటర్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు



నారాయణపేటలో విద్యార్థుల బతుకమ్మ నృత్యాలు



నారాయణపేటలో..

నారాయణపేట రూరల్ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఐఈఓ సుదర్శన్‌రావు హాజరై బతుకమ్మతల్లికి పూజలు చేశారు. అదేవిధంగా శ్రీసాయి కళాశాల విద్యార్థులు మినీస్టేడియం గ్రౌండ్‌లో బొడ్డెమ్మలు వేశారు. అంతకుముందు ఆయా కళాశాలల్లో ఉపాధ్యాయినులు, విద్యార్థినులు కలిసి వివిధ రకాలైన పూజలతో చక్కటి బతుకమ్మలను తయారు చేశారు. సంబరం ముగిసిన వెంటనే కొండారెడ్డిపల్లి చెరువులో నిమజ్జనం చేశారు. అదేవిధంగా పట్టణంలోని వీధులన్ని బతుకమ్మ పాటలతో హోరెత్తిపోయాయి. పర్మారెడ్డికాలనీలో ఎమ్మెల్యే సతీమణి స్వాతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మ ఆడారు. అదేవిధంగా గాంధీనగర్, శాతవాహనకాలనీ, సత్యసాయికాలనీ, సాయివిజయకాలనీ, బాపూనగర్, టీచర్స్‌కాలనీ, అశోక్‌నగర్, ధూల్‌పేట తదితర ప్రాంతాల్లో మహిళలు బతుకమ్మను తయారు చేసి ఆడిపాడారు. అనంతరం కొండారెడ్డిపల్లి చెరువులో నిమజ్జనం చేశారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ గందె అనసూయ, మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి, కౌన్సిలర్ శిరీష, ప్రిన్సిపాల్స్ ప్రతాప్‌రెడ్డి, రామకృష్ణ, అధ్యాపకులు రశీద్, వెంకట్రాములు, అరుణ, రవిందర్ రెడ్డి పాల్గొన్నారు.

ధన్వాడ: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి తంగెడ పూవ్వులతో బతుకమ్మను తయారుచేసి ఆడిపాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అబ్దుల్ ముజీబ్, సాంబశివుడు, శ్రీనివాస్, శివకుమార్, రమ్యకృష్ణ, శివయ్య, మల్లేష్, వెంకటలక్ష్మి, సంజీవ్, అరవింద్, ఊసేన్, నర్సయ్య, వరలక్ష్మి, మెరి తదితరులు పాల్గొన్నారు

మాగనూర్: మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం విద్యార్థులు, కళాశాల సిబ్బంది బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మతో ఆటలు, పాటలతో అలరించారు. కార్యక్రమంలో శ్రీదేవి, రామస్వామి, రమేష్, ప్రదీప్, గుండేరావు సమంత, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మకు పూజలు చేస్తున్న డీఐఈఓ



ధన్వాడలో.. బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు



మాగనూర్‌లో..



బొడ్డెమ్మలు వేస్తున్న విద్యార్థినులు

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నారాయణపేట: ఏ వర్గాన్ని విస్మరించకుండా సంక్షేమఫలాలను ప్రతి ఒక్కరికీ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సతిమణి స్వాతిరెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గొడుగుగేరి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలుచేసి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. నాల్గో వార్డులోని శ్రీనగర్ కాలనీలో ఎన్నికల శంఖరావాన్ని పూరించారు. మహిళలు ఆమెకు బ్రహ్మ రథం పట్టారు. ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా చేనేతకార్మికులతో కలిసి ఆమె మగ్గం నేస్తులందరిని అప్యాయతతో పలకరించారు. అనంతరం సింగార్‌బేష్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ, మార్కెట్ డైరెక్టర్ కాకర్ల నారాయణమ్మ, కౌన్సిలర్ గురులింగం తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటా ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతిమణి స్వాతిరెడ్డి